**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9666033186
9866092624



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 244 | volume: 1, Issue:244 | శుక్రవారం 03 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR:BHUPATHI SANTHOSH


## కేరళ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తన ఎన్నికల మేనిఫెస్టోను గురువారం అత్యంత వైభవంగా విడుదల చేసింది. కేరళ ప్రతిపక్ష నేత వి.డి. సతీశన్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతల సమక్షంలో ఈ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ, కేరళ అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని సతీశన్ ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న విజయవంతమైన నమూనాను స్ఫూర్తిగా తీసుకుని, కేరళలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. యూడీఎఫ్ మేనిఫెస్టోలో ప్రధానంగా '5 ఇందిరమ్మ గ్యారెంటీ'లను ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత సమగ్ర ఆరోగ్య బీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువత మరియు విద్యార్థుల కోసం మేనిఫెస్టోలో ప్రత్యేక పథకాలను పొందుపరిచారు. నిరుద్యోగ యువత మరియు స్వయం ఉపాధిని కోరుకునే యువ పారిశ్రామికవేత్తల కోసం రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కళాశాల విద్యార్థినులకు నెలకు రూ. 1,000 చొప్పున స్టైపెండ్ అందిస్తామని ప్రకటించారు.మేనిఫెస్టో విడుదల కార్యక్రమం కేరళ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. 'కేరళ గెలుస్తుంది – యూడీఎఫ్ నడిపిస్తుంది' అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. స్థానిక నాయకత్వం మరియు ఏఐసీసీ ప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించారు. కేరళ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన ఈ మేనిఫెస్టో, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను చూపిస్తోందని యూడీఎఫ్ నేతలు పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ కార్యక్రమంతో కేరళ ఎన్నికల కురుక్షేత్రంలో యూడీఎఫ్ తన ప్రచార పర్వాన్ని అధికారికంగా వేగవంతం చేసింది.

## నాసా చారిత్రక అడుగు



**ఫ్లోరిడా:** అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఆర్టెమిస్–2' మిషన్‌ను విజయవంతంగా ప్రారంభించింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి గురువారం ఈ వ్యోమనౌక నింగిలోకి దూసుకెళ్లింది. సుమారు 50 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ చంద్రుడి చెంతకు మానవులను పంపుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రయోగంపై ఆసక్తి నెలకొంది. ఈ చారిత్రక యాత్రలో భాగంగా నలుగురు వ్యోమగాములు పది రోజుల పాటు అంతరిక్షంలో గడిపి, జాబిలిని చుట్టి రానున్నారు. ఈ మిషన్‌లో రీడ్ వైజ్‌మాన్, విక్టర గ్లోవర్, క్రిస్టినా కోచ్‌లతో పాటు జెర్మీ హన్సెన్ అనే వ్యోమగాములు ప్రయాణిస్తున్నారు. వీరంతా ఓరియన్ క్యాప్సూల్ ద్వారా చంద్రుడి కక్ష్యలోకి చేరుకుని, అక్కడ పరిశోధనలు ముగించుకుని తిరిగి సురక్షితంగా భూమికి చేరుకుంటారు. 1972లో చేపట్టిన అపోలో–17 మిషన్ తర్వాత, మానవుడు లో ఎర్త్ ఆర్బిట్‌ను దాటి వెళ్తున్న మొదటి మిషన్ ఇదే కావడం విశేషం. ఈ ప్రయోగం భవిష్యత్తులో చంద్రుడిపై శాశ్వత . ఈ క్రమంలో వ్యోమగాములు గతంలో ఎన్నడూ లేని విధంగా భూమికి అత్యంత దూరంగా ప్రయాణించనున్నారు. గతంలో అపోలో–13 మిషన్ సమయంలో వ్యోమగాములు ప్రయాణించిన 400,171 కిలోమీటర్ల గరిష్ట దూరపు రికార్డును ఈ ఆర్టెమిస్–2 బృందం అధిగమించనుంది. ఇది మానవ అంతరిక్ష ప్రయాణ చరిత్రలోనే అత్యంత సుదూర ప్రయాణంగా నమోదు కానుంది. ఈ ప్రయోగం ద్వారా నాసా తన సాంకేతిక సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. భారీ రాకెట్ ప్రయోగం నుంచి ఓరియన్ క్యాప్సూల్ వేరుపడటం వరకు ప్రతి దశ అత్యంత ఖచ్చితత్వంతో సాగింది. ఈ మిషన్ విజయవంతం కావడం వల్ల ఆర్టెమిస్–3 యాత్రకు మార్గం సుగమం అవుతుంది, దీని ద్వారా నాసా తొలిసారిగా ఒక మహిళను మరియు నల్లజాతీయుడిని చంద్రుడి ఉపరితలంపైకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అంతరిక్షంలో ఉన్న నలుగురు వ్యోమగాముల ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రయాణం ప్రణాళికాబద్ధంగా సాగుతోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## భూభారతి పోర్టల్‌తో భూమి సేవలకు కొత్త దిశ



**రంగారెడ్డి:** రాష్ట్రంలో భూమి, సర్వే, రిజిస్ట్రేషన్ సేవలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 45 రోజుల పాటు పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి జిల్లాకో మండలంలో అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ఈ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. ఆమనగల్‌తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ఈ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.గతంలో అమలైన విధానాల కారణంగా 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగులో ఉన్న భూములపై హక్కులను ధృవీకరించి, అర్హులకే పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు మున్సిపాలిటీలుగా మారిన ప్రాంతాల్లో కూడా ఈ విధానం వర్తించేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు.భూమి వివరాలకు ఆధార్ తరహాలో ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం, వేలాది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. త్వరలో ఈ నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన బాల ఆర్చర్‌కు అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం:** జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మేకల ప్రశాంత్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ అభినందించారు. పాల్వంచలోని ఖేలో ఇండియా ఆర్చరీ సెంటర్‌కు చెందిన ఈ బాల క్రీడాకారుడు చిన్న వయస్సులోనే విశేష ప్రతిభ కనబర్చడం విశేషమని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో మార్చి 26 నుంచి 31 వరకు నిర్వహించిన "ఎన్టీపీసీ చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ కిడ్స్" జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ప్రశాంత్ అండర్–10 విభాగంలో ఇండియన్ రౌండ్‌లో మూడో స్థానం సాధించి కాంస్య పతకం అందుకున్నాడు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోటీలో అతని ప్రతిభ ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పతకం సాధించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ప్రశాంత్‌ను ప్రోత్సహించారు.ప్రశాంత్ విజయంలో కోచ్ తానా కల్యాణ్ పాత్ర కీలకమని కలెక్టర్ అన్నారు. కోచ్‌తో పాటు తల్లిదండ్రులు, ఖేలో ఇండియా ఆర్చరీ సెంటర్ సభ్యుల కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లాలో క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు, శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

## హార్మూజ్ జలసంధి సంక్షోభం ప్రపంచానికి అలర్ట్



**లండన్:** ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గం మూసివేతతో అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ ముందుకు వచ్చి అత్యవసర చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో యూకే 35 దేశాలతో అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి భారత్‌ను కూడా ఆహ్వానించింది. వర్చువల్‌గా జరగనున్న ఈ భేటీలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పాల్గొననున్నట్లు అధికారికంగా ధృవీకరించారు.భారతదేశానికి హార్మూజ్ జలసంధి అత్యంత కీలకమైన మార్గం. దేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 40 శాతం, ఎల్ఎన్‌జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం పైగా ఈ మార్గం గుండా వస్తుంది. ఈ నేపథ్యంలో భారత నౌకల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఇరాన్‌తో పాటు ఇతర దేశాలతో చర్చలు కొనసాగుతున్నాయి.మరోవైపు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ఈ విషయంలో చురుకైన చర్యలు చేపట్టారు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ సహా 35 దేశాలతో కలిసి సముద్ర భద్రత పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నౌకాయాన స్వేచ్ఛ పునరుద్ధరణ, సరుకు రవాణా పునఃప్రారంభంపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## అండమాన్ నికోబార్ కమాండ్‌లోకి ఐసీజీఎస్ రాజదూత్ ప్రవేశం



**శ్రీవిజయపురం:** అండమాన్ నికోబార్ కమాండ్ పరిధిలోకి ఐసీజీఎస్ రాజదూత్ నౌకను అధికారికంగా ప్రవేశపెట్టారు. స్వదేశీ సాంకేతికతతో తయారైన ఈ ఫాస్ట్ పట్రోల్ నౌకను ఏప్రిల్ 1న శ్రీవిజయపురంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషన్ చేశారు. సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ చర్య లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ నౌక పూర్తిగా దేశీయంగా నిర్మించబడిన ఆధునిక ఫాస్ట్ పట్రోల్ వెసెల్‌గా గుర్తింపు పొందింది. తీర భద్రతను పటిష్టం చేయడంతో పాటు సముద్రంలోని ప్రత్యేక ఆర్థిక మండలం పర్యవేక్షణకు ఈ నౌక ఉపయోగపడనుంది. సముద్ర కార్యకలాపాలపై నిఘా మరింత పెరగనుందని అధికారులు పేర్కొన్నారు.ఐసీజీఎస్ రాజదూత్ నౌక సముద్ర చట్ట అమలు చర్యల్లో కూడా కీలక పాత్ర పోషించనుంది. అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం, నిబంధనల అమలును పర్యవేక్షించడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించగల సామర్థ్యం ఈ నౌకకు ఉందని తెలిపారు. అదనంగా శోధన, రక్షణ చర్యలు, అత్యవసర వైద్య తరలింపుల్లో కూడా ఈ నౌక వినియోగించబడనుంది. సముద్ర ప్రమాదాల సమయంలో వేగంగా స్పందించే సామర్థ్యంతో ఇది కీలక పాత్ర పోషించనుంది. అండమాన్ నికోబార్ కమాండ్ పరిధిలో సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ నౌక సహాయపడనుంది. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి సముద్ర ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా ఉంటుంది.దేశ భద్రత, సముద్ర రక్షణ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ నౌకను ప్రవేశపెట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక నౌకలను ప్రవేశపెట్టి సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

**కల్వకుర్తి. ఏప్రిల్ 2. మన వార్త ప్రతినిధి** వెల్దండ మండల కేంద్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యక్రమం) లో భాగంగా నిర్వహించిన గ్రామసభ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతంగాజరుగుతున్నాయని అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకువివరించారు.గ్రామానికి 48 ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇంకా ఇళ్లు లేని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.గ్రామానికి చెందిన 989 మంది లబ్ధిదారులకు ఉచిత కరెంట్ అందించామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి ఉచితంగా సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తోందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కావాలని గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మండలానికి కేటాయిస్తామని హామీ ఇచ్చినందున గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం మండల కేంద్రానికి చెందిన సుధా సత్యనారాయణ కు 49000/- వేల రూపాయల చెక్కు ను, అన్నెపు పద్మ అనే బాధితురాలికి 19000/- వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచి యెన్నం భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ కృష్ణయ్య,డీఈ బసవలింగం, ఏడీ శంకర్, తహశీల్దార్ కార్తీక్ కుమార్, మండల వైద్యాధికారిణి సింధు,ఉప సర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు గౌడ్,కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, పసునోజు వాణి పురుషోత్తం, ముదికొండ కవిత రమేష్, మారేపల్లి మంజుల శ్రీను,గుద్దటి కిష్టయ్య, గోసుల కొండయ్య, మసిగుండ్ల వెంకటేష్, జంగిలి సునీత ఆనంద్, బాదేపల్లి రమేష్, పిల్లి దేవేందర్ ,రేవల్లి మానస రాజు, సిర్సనగండ్ల శేఖర్, రవీందర్ రెడ్డి, నాయకులు ఎండి రషీద్, తిరుపతి రెడ్డి, మండలమోని కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్,కొయ్యల పుల్లయ్య,అన్నెపు వెంకటేష్, రాజు,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి మహోత్సవని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎరుకలి వెంకటయ్య

**చౌడపూర్ :02 ఏప్రిల్ 2026 (మన వార్త ప్రతినిధి ):**-చౌడాపూర్ మండల పరిధిలోని హన్మయ్యపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఎరుకలి వెంకటయ్య ముందుకు వచ్చి వారి కుటుంబ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చౌడాపూర్,హన్మయ్యపల్లి రెండు గ్రామాల ప్రజలు కలసి స్వామి వారి దేవస్థానం దగ్గర పందిరి వేసి మామిడి తొరణాలతో అలంకరించి పనిచేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ అమావాస్య రోజు ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ఉంటుంది.ఇక్కడ స్వామి వారు ఏంతో మహిమగలవారని చాలా మంది భక్తులు కూడా వస్తుంటారు.అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎక్కువ పాల్గొనాలని అన్నారు.చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలసి పనిచేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.భక్తి,సేవా స్పూర్తితో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం ప్రజల్లో ఆనందాన్ని నింపింది.భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను ప్రతీ అమావాస్య రోజు కొనసాగిస్థామని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు ప్రదీప్,ఉమాపతి రెడ్డి,బాన్సీలాల్,కావాలి గోపాల్,వీరపూర్ జనార్దన్,మణికంఠ,పాపయ్య,నర్సింలు,రాము,యాదయ్య,మహేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీజ్ చేసిన ఇసుకను రెవెన్యూ కార్యాలయం కు తరలింపు...


**రామాయంపేట ఏప్రిల్ 02 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేటలో అక్రమంగా నిలువంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు, సీజ్ చేసిన ఇసుక డంపును స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు తరలించారు, అక్రమంగనిలో ఉంచిన సీజ్ చేసిన ఇసుకను త్వరలో వేలం వేయడం జరుగుతుందని ఇసుక అవసరం ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలని తహశీల్దార్ రజనీకుమారి సూచించారు.



## సర్వాయి పాపన్న త్యాగ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం...

**-జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు.గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో మంచి విలువలు , త్యాగ స్ఫూర్తిని పెంపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ , కలెక్టరేట్ ఏ.ఓ అంజన్ రెడ్డి , సబ్ ట్రెజరీ అధికారి ప్రతిమ గౌడ్ , కుల సంఘ నాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజలకు శ్రీరామ రక్షా...

**మొయినాబాద్ ఏప్రిల్ 2:మన వార్త ప్రతినిధి** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై గ్రామసభను ప్రారంభించి గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. పనులను ప్రజలకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లేని వారు కొత్తగా నమోదు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంతిరెడ్డిగారి శ్రీదివ్య మురళీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ మైసని లావణ్య, వార్డు సభ్యులు,ఎంపీడీవో సంధ్య, ఏవో అనురాధ, విద్యుత్ ఏఈ హమునాయక్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలి...

**-సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా , కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం రోజు కలెక్టరేట్ , వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇసుక సరఫరా , వినియోగం తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం , ప్రభుత్వ అవసరాల కోసం అవసర మైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరి కట్టేందుకు మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ జిల్లాలో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే , ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థ వంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. మండల తాసిల్దార్లు , గ్రామ పంచాయతీ అధికారులు ఆన్లైన్ ద్వారా ఇసుక ను బుక్ చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవి కుమార్ , జిల్లా అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అందించే ప్రతి సంక్షేమం ప్రతి కుటుంబానికి ఒక వరం

**మధిర, ఏప్రిల్ 2( మన వార్త ):** ప్రజలకు ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేనన్ని సంక్షేమ పథకాలు మన దేశంలో మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆమోదం కోసం నిర్వహిస్తున్న వార్డు సభ గురువారం మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లందులపాడులో జరిగింది.ఈ కార్యక్రమానికి వార్డు సూపర్వైజర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జరిగిన సభలో మాట్లాడారు.పదేళ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అందించిం దని,రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత పాలకులు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు,సన్న బియ్యం,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,తదితర సంక్షేమ పథకాలు అందిస్తోందని ఆమె అన్నారు.అలాగే ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాష్ట్రానికి సాధ్యం కానీ రీతిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనే మహత్ర పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్లో అంకురార్పణం చేసింది అని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న ప్రారంభమవుతుందని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకం వర్తిస్తుందని అన్నారు.కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరంగా మారుతుందని,ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెంచిందని చైర్మన్ సుజాత అన్నారు.అనంతరం వార్డు సభలో ప్రభుత్వ పథకాల జాబితాను అధికారులు చదివి ప్రజలకు వినిపించారు.పేర్లు లేని వారు కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు కొందరు వాడు కాదు

**మొయినాబాద్ ఏప్రిల్ 02 :మన వార్త ప్రతినిధి** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగురాజు ముదిరాజు అన్నారు.గురువారం నాడు మొయినాబాద్ మండల మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బేగరి రాజు సజ్జన్ పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోడిజుట్టు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ డా. బీ. ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు వ్యవస్థ నడుస్తుందని అన్నారు రాజ్యాంగం వల్లే మేము ప్రజా ప్రతినిధులం అయ్యామని అలాంటి బాబాసాహెబ్ ను ఒక వర్గానికి ఒక కులానికి ముద్ర వేయొద్దని ఆయన అన్నారు.గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు రిజర్వేషన్లు కల్పించి బీసీలను అగ్రస్థానం లో ఉంచారని సంతోషం వ్యక్తం చేశారు. ఏప్రిల్ మాసం మహనీయుల మాసం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నయ్య యాదవ్, డాక్టర్ బొంపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

**రాయపోల్ ఏప్రిల్ 2 మన వార్త.** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో వరం లాంటిదని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండలం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన అరికెల స్వామికి కు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో పేదలు వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను తిరిగి సీఎం మరో పథకం ద్వారా పొందడం పేదలకు ఆసరగా నిలుస్తుంది అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని. అలాగే అత్యవసర వైద్య సేవలు ఉన్నవారికి ఎల్ఓసి కూడా ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. పేదల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిఎంఆర్ పథకం పేదలకు ఎంతో భరోసాగా నిలుస్తుందని. ఈ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగన్నగారి రాజిరెడ్డి, సత్తుగారి కిష్టారెడ్డి ,ఉ షనగళ్ళ స్వామి, దుడుక రాములు, తుడుం నర్సింగారావ్, దేశమంతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మందిపాల్ గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన

**చౌడపూర్ ,02 ఏప్రిల్ 2026 (మన వార్త ప్రతినిధి)** చౌడాపూర్ మండల కేంద్రంలోని మందిపాల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికతో భాగంగా గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ ఉప సర్పంచ్ నడ్డి మనిషా పంచాయతీ సెక్రటరీ స్వరూప అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 1) రైతు భరోసా 2) ఇందిరమ్మ ఇండ్లు 3) మహాలక్ష్మి మహిళకు ఫ్రీ బస్సు 4) గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు 5) తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పథకం. 6) రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డుల జారి చేయూత పింఛన్ల గురించి మరిన్ని ప్రగతి పథకాల గురించి గ్రామప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.వ్యవసాయదారులకు, యువకులకు సలహా సూచనలు ఇస్తూ మరెన్నో అభివృద్ధి పథకాలు గ్రామంలో చేసి చూపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ స్వరూప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇండ్లు సమకూర్చే విధంగా పనిచేస్తామని, మొదట విడతలో ఇచ్చిన ఇండ్ల బిల్లులు అందరికీ అందినాయని అందని వారికి అందేలా చేస్తామని, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వార్డు మెంబర్లు, యువకులు,మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్‌లో ప్రజా పాలన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2( మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా పాలనలోని వార్డు సభ కార్యక్రమం లో భాగంగా విచ్చేసిన మేయర్ కి బాల వరసిద్ధి విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న మేయర్ మూడ్ గణేష్ కి మరియు 56వ డివిజన్ కార్పొరేటర్ శాంతి ప్రియా కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమం లో మేయర్ ఆప్త మిత్రుడు జనపనేని రామసత్యనారాయణ అంతె సమ్మయ్య గాజుల శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు కంట్రోలర్ లతో అదనపు కలెక్టర్ సమావేశం...

**-జిల్లాలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కు బ్యాంకులు అమలు లక్ష్యంలకు ఆమోదం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన గురువారం రోజు బ్యాంక్ కంట్రోలర్ అందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025- 26 కు గాను బ్యాంకు ద్వారా అమలుచేయు జిల్లా లక్ష్యములను ఆమోదం పొందడం జరిగింది. బ్యాంకు ద్వారా అమలు పరచబడు పథకములకు లబ్ధిదారులను ఎంపిక చేసిన తదుపరి, వారికి బ్యాంక్ కాన్సెంట్ ఇవ్వాల్సినదిగా కోరడం జరిగినది. బ్యాంకు లోను, ఈవీ 2 వీలర్ యూనిట్ నకు 10 శాతం ఈవీ 3 వీలర్ యూనిట్ నకు 30 శాతం, సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ యూనిట్ నకు 40 శాతం బ్యాంకు లోను ఇవ్వవలసి ఉంటుందని తెలియజేశారు. అందుకు బ్యాంక్ కంట్రోలర్ అందరూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాం సుందర్ , లీడ్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మేనేజర్ వంశీ , తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎస్బిఐ , కెనరా బ్యాంకు , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బ్యాంక్ కంట్రోలర్ లందరూ పాల్గొన్నారు.



## దత్తాయిపల్లి గ్రామంలో గ్రామ సభ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ గీతాలాపన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాల అమలు విధానంపై గ్రామ సభలో ప్రజలకు వివరించారు. ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. వివిధ శాఖల ద్వారా ఫాలో అవుతున్న సంక్షేమ పథకాలు తీరును వివరించారు. ఈ గ్రామ సభలో గ్రామ పంచాయతీ సిబ్బంది , ఇతర అధికారులు , ప్రజా ప్రతి నిధులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా స్వాములకు పాలు పండ్లు పంపిణీ



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 2** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఉస్మాన్ పూరాలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల ధారులైన స్వాములకు పండ్లు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు హమీద్ వార్డు సభ్యులు ఆమెర్ యువకులు అదిప్ అర్మాన్ జవాద్ అహ్మద్ అజీమ్ సూఫియాన్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తవేంకటపూర్ గ్రామంలో గ్రామ సభలో పాల్గొన్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశోక్ కుమార్



**02 ఏప్రిల్ 2026 (మన వార్త ప్రతినిధి చౌడమూర్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా ఈరోజు పరిగి నియోజకవర్గం లోని చౌడాపూర్ మండలం మక్తవేంకటాపూర్ గ్రామంలో కవిత హరినాథ్ గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తవేంకటాపూర్ కవిత హరినాథ్ గారు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి ఆశోక్ కుమార్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 1)రైతు భరోసా 2)ఇందిరమ్మ ఇండ్లు 3)మహాలక్ష్మి (మహిళలకు ఫ్రీ బస్సు) 4)గృహజ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్) 5)తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పథకం. 6)కొత్త రేషన్ కార్డులు జారీ – చేయూత పెన్షన్ల గురించి మరెన్నో ప్రభుత్వ పథకాల గురించి వార్డు ప్రజలకు అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది. వార్డు నెంబర్సులు బద్దు, లక్సన్, నుర్య నాయక్,సీనియర్ నాయకులు జె వెంకట్, రామారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జీవో 60ని రద్దు చేయాలి...



**-వినతి పత్రం అందజేసిన సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఉషన్న...**

**పెబ్బేరు. ఏప్రిల్02 (మన వార్త ప్రతినిధి)** జీవో 60ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎంవీఐ వాసుదేవారావుకు గురువారం సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఉషన్న వినతిపత్రం అందజేశారు. వాహన యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇప్పటికే ట్యాక్సు, టోల్ ఫీజులు, డీజిల్ ధరలతో వాహన యజమానులు నలిగిపోతున్నారని, ఈ జీవో మరింత భారంగా మారిందని, వాహనాలకు వేల రూపాయల అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి,తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మన్యం,విజన్,సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## జోడు హనుమాన్ దేవాలయంలో రాష్ట్రప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు...



**వేములవాడ ఏప్రిల్ 02 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం జోడు హనుమాన్ దేవాలయంలో గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు..

## మున్సిపాలిటీ అభివృద్ధియే లక్ష్యంగాపనిచేస్తాం- మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి ఏప్రిల్ 2 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన పట్టణ ప్రగతిలో భాగంగా 18వ వార్డులో పర్యటన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధియే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం పనిచేస్తానని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. ప్రజాపాలన పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని18వవార్డులోప్రజాసమస్యలు తెలుసుకోవడానికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ స్థానిక కౌన్సిలర్ నాజియా మక్బూల్ తో కలిసి పర్యటించారు. అనంతరం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ 18వ వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణమే మున్సిపాలిటీ కార్మిక సిబ్బందితో మురికి కాలువలను శుభ్రం చేయించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా రాష్ట్రంలోనే ఆదర్శమున్సిపాలిటీగాతీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,నాయకులు చిత్తారి శీను,కేశవులు,శేఖర్ దున్న సురేష్,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పథకాలు దేశానికే రోల్ మోడల్: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ ఏప్రిల్ 02 (మన వార్త )**వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో మరియు వేములవాడ పట్టణంలోని 25వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ౹ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని, తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే రోల్ మోడల్‌గా మారిందని కొనియాడారు. జూన్ 2 నుండి రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల జీవిత బీమా కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. గత పదేళ్లలో నిలిచిపోయిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పునరుద్ధరించామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ.. చెక్కపల్లి కంచు కుంటలోకి రెండు రోజుల్లో నీరు విడుదల చేస్తామని, అలాగే చెక్కపల్లి-వట్టెముల రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**వేములవాడ ఏప్రిల్ 02 (మన వార్త )**వేములవాడ పట్టణ పరిధిలోని శత్రాజ్పల్లి, అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు..

## అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**వేములవాడ ఏప్రిల్ 02 (మన వార్త )**వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇసుక తరలింపులో పారదర్శకతకు మన ఇసుక వాహనం అమలు



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ – 02 (మన వార్త )**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్లైన్ లో అనుమతులు జారీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, భవనాలు, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన లిమన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ఇసుక ఎలా బుక్ చేసుకోవాలి? డబ్బు ఎలా చెల్లించాలి? ఇసుక ఏ రీచ్ నుంచి పొందాలి? ఆన్లైన్ లో ఆయా అధికారులు ఇసుక అనుమతులు ఎలా జారీ చేయాలో స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఇసుక కోసం ఆన్లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అందిస్తారని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం..




**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జమ్మికుంట బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తి తీర్చడం కొరకు భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి జమ్మికుంట వారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రయాణికులకు మరియు బాటసారులకు చల్లని మినరల్ వాటర్ అందజేస్తున్నారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై జమ్మికుంట బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులకు చల్లని నీటితో పాటు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ వేసవికాలములో ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి బస్టాండ్ ఆవరణలో సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అని అన్నారు. ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు చెప్పిన విధంగా అందరినీ ప్రేమించు అందరిని సేవించు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజసేవలో భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు . ఈ వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ప్రతి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు సుమారు 60 రోజులపాటు చల్లటి మినరల్ వాటర్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే వారానికి రెండు రోజులు రాగి జావా, మజ్జిగ కూడా అందజేయడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలివేంద్రంలో సేవలు అందించే ప్రతి సత్య సాయి సేవాదళ్ సభ్యులు నిరంతరం నామస్మరణ చేస్తూ దాహార్తి తీర్చుకోవడం కొరకు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రేమతో మంచి నీటిని ఇవ్వడం వల్ల అది మెడికేటెడ్ వాటర్ గా రూపాంతరం చెంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. అందుకని ఈ చలివేంద్రం ద్వారా చల్లటి మినరల్ వాటర్ ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్,సమితి పెద్దలు డాక్టర్ సత్యం సావిత్రి, చందా విశ్వనాథం,గౌరిశెట్టి సత్యనారాయణ, సత్యసాయి సేవా సంస్థల భక్తులు,సేవాదళ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు స్థల మార్పిడికి కట్టుబడి ఉన్నాం...



**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**అసెంబ్లీ సాక్షిగా సీనియర్ శాసన సభ్యుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపించడం దారుణమని,సీనియర్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుని పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందనీ,వెంటనే కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి అరాచకాలు ఎక్కువ అయ్యాయని తన ప్రవర్తన రాష్ట్రం మొత్తం చూసిందని,ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని,కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కోరారు.గతంలో గవర్నర్ ను,కులాలను,మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా మాట్లాడడం,జర్నలిస్టులను,వ్యాపారస్తులను బెదిరించడం,కొట్టడం,రైతులను తిట్టడంలాంటి వల్ల నియోజవర్గంలోని ప్రజలు ఇంకెంత కాలం భరించాలి అని తలలు పట్టుకుంటున్నారని,ప్రజలను ఇబ్బంది పెట్టే ఇలాంటి ఎమ్మెల్యే మాకు అవసరమా అని అనుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వంలో ఉన్న మంత్రికి సంబంధించిన కంపెనీలపై సీబీ,సీఐడి విచారణ వేశామంటేనే మా పార్టీ ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,కౌన్సిలర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.దళిత బంధు విషయంలో అప్పుడు ఎమ్మెల్సీ గా,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి పూర్తి స్థాయిలో ఎందుకు దళిత బంధు ఇవ్వలేదని,చంపినోడే సంతాప సభ పెట్టినట్టు దళిత బంధు విషయంలో అబద్ధాలు మాట్లాడుతున్నాడని అసలు దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి అని,ఆనాడే అందరికి ఇవ్వగా ఎవరు ఆపారని ప్రశ్నించారు.కేవలం ఓట్ల కోసం వారిని వాడుకున్నారని నిజంగా వారి అభ్యున్నతికి పాటు పడాలనే ఉద్దేశ్యం ఉంటే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే ఇచ్చే వాడని అన్నారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఇస్తున్నామని ఓట్ల కోసం కాకుండా వారి అభ్యున్నతికి పాటు పడుతున్నామని అన్నారు. రైతుల అవసరాల దృష్ట్యా సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనీయమని వారి కోరిక మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.రైతులెవరూ అధైర్యపడవద్దని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు సిరిసేడు గ్రామసభలో ఉద్రిక్తత..



**ఇల్లందకుంట, ఏప్రిల్02( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిరుపేదలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని 12వ వార్డు సభ్యుడు రామంచ చింటూ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసభలో పలువురు లబ్ధిదారులు కూడా ఇదే అంశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అర్హులైన వారికి ఇళ్లు కేటాయించడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా రామంచ చింటూ మాట్లాడుతూ, సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ నిజమైన అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు.సిరిసేడు గ్రామంలో మొదటి విడతలో ప్రతి ఎన్నికల బూత్‌కు 9 చొప్పున మొత్తం 3 బూత్‌లకు 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో సగానికి పైగా అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. ఈ విషయంపై అర్హులైన కొంతమంది కలిసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. సమస్యను దృష్టికి తీసుకురావడానికి సిరిసేడు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లభించలేదని వాపోయారు.కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, లబ్ధిదారుల జాబితాను పునఃసమీక్షించి నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించాలని సూచించినప్పటికీ, ఆదేశాలను పట్టించుకోకుండా సంబంధం లేని కొత్త వ్యక్తులకు ఇళ్లు మంజూరు చేశారని మండిపడ్డారు.గ్రామసభకు హాజరైన మరికొంతమంది లబ్ధిదారులు కూడా తమకు అర్హత ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నూతన సర్పంచ్ పాలకమండలి జోక్యం చేసుకుని రెండో విడతలో నిజమైన అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.

## బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..



**ఇల్లందకుంట,ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలుస్తున్న 1983-84 బ్యాచ్ మిత్రులు,జమ్మికుంట పరిసర ప్రాంతమైన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి దాహాన్ని తీర్చే చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతికుమార్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి, సమితి సభ్యుల సేవా తత్వాన్ని అభినందించారు.బాల్య మిత్రుల సేవా సమితి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, 1983-84 విద్యాసంవత్సరానికి చెందిన జమ్మికుంట జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు అందరూ కలసి 26-12-2016న ఈ సమితిని స్థాపించారు. అప్పటి నుండి మిత్రబంధాన్ని సేవా బంధంగా మార్చుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నారు.ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో ఈ సమితి సభ్యులు చూపిన సేవా స్ఫూర్తి విశేషంగా నిలిచింది. 41 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం పంపిణీ చేయడం, మాస్కులు, సానిటైజర్లు ఉచితంగా అందించడం ద్వారా అనేక మందికి అండగా నిలిచారు. ఆ కష్టకాలంలో వారి సేవలు ప్రజల మన్ననలు పొందాయి.అదే సేవా స్ఫూర్తితో గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరం ఇల్లందకుంటలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, దాహార్తిని తీర్చడమే కాకుండా సమాజానికి తమ బాధ్యతను చాటుతున్నారు. ప్రతి సంవత్సరం మిత్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.మునుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, సమాజానికి మరింతగా సేవ చేయాలని సమితి సభ్యులు సంకల్పించారు.ఈ కార్యక్రమంలో రేపెల్లి సంపత్ కుమార్, గుండా సురేందర్, ముకిరాల సంపత్ రావు, హనుమాన్ల కొమురయ్య, మట్టేపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, కళ్యాణం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...



**బోయిన్పల్లి మండలం ఏప్రిల్ 02 (మన వార్త )**బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చలీసా పారాయణం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో గురూజీ డాక్టర్ దేవదాస్ స్వామి వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య హనుమంతుడికి ప్రత్యేక అలంకరణలు చేసి మహామంగళహారతి సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మున్సిపల్ బడ్జెట్ 34 కోట్ల 70 లక్షలు..

**-పాలకవర్గం ఆమోదం..**




**జమ్మికుంట, ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన 34 కోట్ల 70 లక్షల బడ్జెట్ ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో 2026- 27 ఆర్థిక సంవత్సరం క్యాపిటల్ గ్రాండ్ 24 కోట్ల 69 లక్షలు , 2026-27 ఆర్థిక సంవత్సరం జనరల్ ఫండ్ ఆదాయము 9 కోట్ల 64 లక్షలు, మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల జీతాలు ఆదాయ, వ్యయాలు వంటి పలు అంశాలను పొందుపరచగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్ లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో వార్డు సభలు..



**జమ్మికుంట,ఏప్రిల్ 02( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో వార్డు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మొదటగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించి, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం ఆలపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూం, గృహజ్యోతి, చేయూత పెన్షన్స్, గ్యాస్ సిలెండర్ సబ్సిడి, తడి - పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరి శుభ్రత మరియు ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించడం, ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ సకాలములో చెల్లించడం, మంచినీటిని వృదా చేయకుండా చూడడం, వన మహోత్సవము పాటు ఇతర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్లు అవసరమగు చోట ప్రజలు రోడ్లు, డ్రైనేజ్ వంటి సమస్యలపై వినతి పత్రాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి సందర్భంగా దుమల గ్రామం లోని జోడు అంజనేయ స్వామి దేవాలయంలొ ప్రత్యేక పూజాలు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని,శ్రీ జోడాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా అంగరంగ వైభవంగా భజన కీర్తనలతో శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్న జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మరియు ఉప సర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, దుమాల సర్పంచ్ సోమారపు షరవిందు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుళ్ళపల్లి నరసింహరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు రాజు, ఉప సర్పంచ్ విషక్, వెంకటేష్,అంజి, వల్లూరి శంకర్, మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి శ్రీశ్రీశ్రీ జోడాంజనేయ స్వామిని దర్శించుకుని పాడి పంటలు గుడ్డు గోడలు పిల్లాపాపలు చల్లగా ఉండాలని శ్రీశ్రీశ్రీ జోడు ఆంజనేయ స్వామిని వేడుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

**-నామ స్రవంతి కౌన్సిలర్...**

**జహీరాబాద్, ఏప్రిల్ 2 (మన వార్త):** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా




విఫలమైందని జహీరాబాద్ పురపాలక సంఘం కౌన్సిలర్ నామ స్రవంతి ఆరోపించారు. పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన వార్డు సభలో ఆమె పాల్గొని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో జరుగుతున్న జాప్యంపై అధికారులను, ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి సంధించిన బహిరంగ లేఖను ఆమె విడుదల చేశారు. సభలో నామ స్రవంతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయ హస్తం హామీలు నేడు ఆటకెక్కాయని విమర్శించారు. మహిళలు, వృద్ధులు, పేదలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల కొరకు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళకు ఇస్తామన్న 2500 ఇప్పటి వరకు అతీగతీ లేదని, ఇది మహిళా లోకాన్ని వంచించడమేనని మండిపడ్డారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో పెండింగులో ఉన్న వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రారంభంలో వచ్చిన ఉచిత విద్యుత్తు చాలా మందికి అందడం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై స్పష్టత లేదని, 500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడం లేదని, గత ప్రభుత్వం కంటే అదనంగా తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వార్డు సభల పేరుతో కాలయాపన చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కౌన్సిలర్ స్రవంతి అధికారులను కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కొరకు, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 32 వ వార్డ్ కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, తదితరులు ఉన్నారు.

### కోరుట్ల గ్రామంలోని మహనీయులు జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ట కు భూమి పూజ



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02( మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్ల పేట గ్రామంలోని మహనీయుల స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో కోరుట్లపేట గ్రామంలో మహనీయులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మేడిపల్లి జ్యోతి-దేవానందం, ఉపసర్పంచ్ గూడా నారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గూడిరి కర్ణాకర్ రావు, కొండే కిషన్, మాజీ ఎంపీటీసీ సింగారపు మధు, ధర్మారావు, రవీందర్, సంతోష్,ఎల్లం,వంశీ, శంకర్, దినేష్, సంతోష్, సురేష్, రామారావు, విశాల్, దీపక్, కిరణ్, అర్జున్, పెట్టి భూమి పూజా కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## స్వర్ణగిరిలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించు కుని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరిలో విరాజిల్లుతున్న సుమారు 40 అడుగుల శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి మహా విగ్రహానికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ దంపతుల స్వహస్తాలతో విశిష్ట అభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సుగంధ ద్రవ్యాలతో , పవిత్ర ద్రవ్య సమూహాలతో స్వామి వారికి అభిషేకం సమర్పించగా , ఆలయ ప్రాంగణమంతా దివ్య పరిమళాలతో నిండి పోయింది. అనంతరం తమలపాకులతో ప్రత్యేక అభిషేకం నిర్వహించబడగా , ఇది శుభప్రదంగా , కార్యసిద్ధి ప్రసాదకంగా భావించబడినది. అనంతరం పుష్పాలతో నిర్వహించిన పుష్పాభిషేకం భక్తులకు అపూర్వమైన దివ్యానుభూతిని కలిగించగా, స్వామివారి మహిమ మరింత ప్రకాశిల్లినది. ఈ సమస్త అభిషేక కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య అర్చక స్వాముల ఆధ్వర్యంలో ఆగమోక్తంగా నిర్వహించబడినవి. ఈ దివ్య సేవలను దర్శించిన భక్త జనులు భక్తి పరవశులై , శ్రీ కార్యసిద్ధి హనుమాన్ స్వామి వారి అనుగ్రహ కటాక్షాలను పొందినట్లుగా భావించారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర...

**–హనుమంతుడికి బ్రహ్మరథం..యువత భారీ బైక్ ర్యాలీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం రోజు భువనగిరి పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి అంగరంగ వైభవంగా బయలుదేరి భువనగిరి పురవీధుల గుండా రామనామ స్మరణతో హనుమంతునీ జయ జయ కారలతో ముందుకు సాగింది. కార్యక్రమంలో ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత ముఖ్య వక్తగా పాల్గొన్ని మాట్లాడుతూ గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందువులు ఐకమత్యంగా ఉండి దేశ విచ్ఛిన్నకర శక్తులతో ధర్మ వ్యతిరేకులతో పోరాటం చేస్తూ శివాజీ వారసత్వాన్ని ఝాన్సీ లక్ష్మి వీరత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని యువతకు ఆమె పిలుపునిచ్చారు. హనుమంతుని భక్తునిగా ధర్మ రక్షణలో స్త్రీ రక్షణలో గో రక్షణలో పాల్గొని హిందువుగా జీవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బిజెపి నాయకులు ఉట్కూరి అశోక్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నాక్ రాఘ వేందర్ , జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ , ఉపాధ్యక్షులు చుక్కల శ్రీశైలం , కార్య అధ్యక్షులు పొల శ్రీనివాస్ గుప్తా , కేమోజు మల్లికార్జున్ , బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ , నెమిలి నవీన్ , పట్టణ కన్వీనర్ జడల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**–స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.గురువారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు , విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా , ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు , విద్యుత్ , ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ , యం పి డి ఓ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గంభీరావుపేట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు

**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 2** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు ॥700 సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం)లికు విశిష్ట గుర్తింపు లభించింది.భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు.గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది.ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి గారు మరియు డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి గారి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేయబడింది.ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ఆధ్వర్యములో ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామసభ నిర్వహణ

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02: (మన వార్త ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలోని గ్రామా సభను నిర్వహించిన సర్పంచ్ చిర్రం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామ సభ నిర్వహించడం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల్ పశు వైద్యధికారి రాహుల్, హాజరుకావడం జరిగింది సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృధే ద్యేయముగా ప్రతి పథకం అమలుచేస్తున్నదని ప్రభుత్వ పథకాలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమములో ఉపసర్పంచ్ సతీష్, సెక్రెటరీ రమేష్,వార్డ్ మెంబర్లు మమతా ,సాత్విక, రాజు, ఎల్లారెడ్డి, అశ్విని, అనిత, మరియు అధికారులు మరియు, గురుక పర్సరాములు, రాములు, దేవయ్య, దేవయ్య, నారాయణ, శ్రీను, రవి, గ్రామస్థులు మరియు మహిళలు పాల్గొన్నారు.



## నాడు వత్తాసు నేడు కిషన్ రెడ్డి డ్రామాలు...


**–భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** కిషన్ రెడ్డి జీ తెలంగాణ ప్రజలు కళ్ళు తెరిచారు కాబట్టే గత పదేళ్ల బిఆర్ఎస్ అవినీతి , కుటుంబ పాలనను తరిమికొట్టి రేవంత్ రెడ్డి సర్కార్ ను తెచ్చుకున్నారు.మీరు పదేళ్లు కేంద్ర మంత్రిగా ఉండి , బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటుంటే ఏం చేశారు..? అప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు..? వారితో మీరు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారా..? అందుకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు , అధికారాన్ని ఇవ్వలేదు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసినప్పుడు మాట్లాడని మీరు..ఇప్పుడు మేము ప్రాజెక్టులు , మెట్రో , మూసీ అభివృద్ధి కోసం తాపత్రయ పడుతుంటే అడ్డుపడుతున్నారు. కేంద్రం నుండి నిధులు తెచ్చే దమ్ము లేదు కానీ , పార్లమెంట్ వేదికగా కేవలం స్క్రిప్ట్ చదువుతూ రేవంత్ రెడ్డిని బద్నాం చేయాలని చూస్తున్నారు..కిషన్ రెడ్డి వాస్తవాలను మాట్లాడాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.



## నారాయణపూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02: (మనవార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి గ్రామంలో హనుమంతుని ఉత్సవ విగ్రహాన్ని పల్లకి లో పెట్టుకొని ఊరేగించారు భక్తులు ఆటపాటలతో నృత్యం చేశారు ఆలయంలో అభిషేకం చందనం పెట్టుట ఇతర పూజ కార్యక్రమాలను నవీన్ చారి, శివశాస్త్రిలు పూర్తి చేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హనుమాన్లు నాయకులు నిమ్మ సుధాకర్ రెడ్డి, మేతె లక్ష్మారెడ్డి భక్తులు పాల్గొన్నారు



## చెలిమి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బొప్పాపూర్ గ్రామం లో చలివేంద్రాం ఏర్పాటు

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 :(మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని, ఈ చలివేంద్రాన్ని బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ప్రారంభించారు గ్రామ సంర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా వుంది పాద చారుల దాహార్తి తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఎర్పాటును అభినందించారు ఈ కార్యక్రమంలో చెలిమి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోల నర్సయ్య, దుంపటి వీరాచారి, జక్కుల యష్పాల్, ములుగు లక్ష్మణ చారి, తోట సంతోష్, బుర్రోజు బాలు, చందనం రాజు, బట్టారి సంపత్ కుమార్. మరియు ఉప సర్పంచ్ కొండపురం వెంకటరెడ్డి, కార్యదర్శి సంతోష్, దుంపటి కృష్ణమూర్తి, రాము, ల్యగల సతీష్, మరిము బొప్పాపూర్ పాలక వర్గం పాల్గొన్నారు



## వినతులతో గ్రామ సభ...

**–99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సమస్యల వెల్లువ...**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన □ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోతి,గ్రామపంచాయతీ కార్యదర్శి మారుతి,గ్రామ పరిపాలన అధికారి రాజు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,వాటి అమలు విధానాన్ని దృశ్య ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు.గ్రామ సభలో పెండింగ్లో ఉన్న పింఛన్లు,రేషన్ కార్డులు,ఇండ్ల పథకాలు,రైతు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పెద్ద ఎత్తున సమర్పించబడ్డాయి.రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సదుపాయాలు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను కూడా ప్రజలు ప్రస్తావించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో అమలు అవుతున్న, చేపట్టబోయే పథకాలపై వివరించారు.గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## త్వరలోనే ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం అమలు

**–వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్...**

**గజ్వేల్ ఏప్రిల్ 02 మన వార్త ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఆ దిశగా కృషి చేయాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ స్పష్టం చేశారు. వర్గల్ మండల కేంద్రంలో సర్పంచ్ జయ భారతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని అమలు చేయనుండగా, ఆ కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా వర్తింపజేస్తుండగా, పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్నదాన్యానికి రూ 500 బోనస్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. అయితే గ్రామ సభల్లో అర్హులైన పేదలను గుర్తించాలని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని తద్వారా ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించనున్నట్లు చెప్పారు. కాగా మొదటగా వివిధ అంశాలపై అధికారులు తమ నివేదికలను సభకు సమర్పించగా, నెలకొన్న సమస్యలను ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రత్యేక అధికారి పవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్ కుమార్, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ జెడ్పిటిసి ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలకు వేదికగా గ్రామ సభ...

**–ఇల్లంతకుంటలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన □ ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు.స్థానిక రైతు వేదికలో సర్పంచ్ ఎం.రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా స్పెషల్ ఆఫీసర్ పరిమళ దేవి,మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ గ్రామ సభకు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,వాటి అమలు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ సభలో పెండింగ్లో ఉన్న పింఛన్లు,రేషన్ కార్డులు,ఇండ్ల పథకాలు,రైతు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పెద్ద ఎత్తున సమర్పించబడ్డాయి.రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రజలు ప్రస్తావించారు.రెవెన్యూ సంబంధిత భూమి వివాదాలు,పాస్‌బుక్‌లు,సర్వే అంశాలపై కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని,అందిన ప్రతి వినతిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.సర్పంచ్ ఎం.రాజు మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో గ్రామంలో రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సదుపాయాలు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత–మహేష్,రేగుల కార్తీక్,ఎర్రోజు దీపిక–రవితేజ,మామిడి సుశీల,మామిడి శ్రీనివాస్,చేరాల వంశీకృష్ణ,రాకం సుమన్,కొట్టే ప్రమీల–వెంకటి,అంతటి శ్రీకాంత్ గౌడ్,కునబోయిన ఎల్లవ్వ–దేవయ్య,కునబోయిన రఘు,జీపీవో కవిత,కార్యదర్శి చంద్రశేఖర్,మండల అధికారులు,సెస్,రెవెన్యూ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,రైతులు,మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పట్టించుకోని అధికారులు..!

**–చెత్త కుప్పలు వేయడండంరాత్రి సమయంలో కాల్చివేయడం ప్రమాదాలకు నిలయం...**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రం నుంచి అనంతారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి చెత్త కుప్పగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.సుమారు 20 రోజుల క్రితం అనంతారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై "మనవార్త"లో ప్రచురితమైనప్పటికీ ఇప్పటివరకు అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తోంది.బుధవారం రాత్రి సమయంలో మరోసారి రహదారిపై చెత్తాచెదారాలు పారేసి వాటిని కాల్చివేయడం జరిగినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం మేరకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించగా రహదారిపై చెత్తాచెదారాలతో పాటు మాంస వ్యర్థాలు వేసి కాల్చిన ఆనవాళు కనిపించాయి.ఈ మాంస వ్యర్థాలు,చెత్తాచెదారాలు కుక్కలు,పందులు తినడంతో అవి రహదారిపై తిరుగుతూ వాహనదారులకు అడ్డంకిగా మారుతున్నాయి.దీంతో ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.అతి దారుణంగా మారిన ఈ రహదారిపై దుర్వాసనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు."ఈ సమస్యకు పరిష్కారం చూపే నాధుడు ఎవరు?" అని వాహనదారులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.."ఇంకా ఇలాంటి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే దాకా చూస్తారా?" అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ప్రధాన రహదారిపై ఇలాంటి పరిస్థితులు నెలకొన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు..ఇప్పటికైనా స్పందించి రహదారిని శుభ్రపరచడంతో పాటు చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.




## ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి పైడాకుల అశోక్ లక్ష రూపాయల విరాళం



**ములుగు జిల్లా ఏప్రిల్ 2 మన వార్తా ప్రతినిధి** చల్వాయి గ్రామ ప్రారంభం నందు నూతనంగా నిర్మితం అవుతున్న 41 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం...41 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం పూర్తి అయ్యేవరకు మొత్తం ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు.తన స్వంత గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ముక్కోటి దేవతలకు ప్రత్యేక వందనాలు తెలియజేశారు గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామం ప్రారంభంలో నూతనంగా నిర్మితమవుతున్న ఆంజనేయ స్వామి విగ్రహా నిర్మాణం కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ స్వయంగా తన తండ్రి గారైన పైడాకుల కృష్ణమూర్తి చేతుల మీదుగా లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం పూర్తి అయ్యేసరికి మొత్తం ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పైడాకుల అశోక్ మాట్లాడుతూ చల్వాయి గ్రామం ప్రారంభంలోనే ఆంజనేయ స్వామి విగ్రహా నిర్మాణం చేపట్టడం శుభసూచకం అని, విగ్రహ నిర్మాణ ఖర్చును మొత్తం నేనే భరిస్తానని, ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు చల్వాయి గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. అలాగే చల్వాయి గ్రామం నా స్వగ్రామం అని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, ఎన్నో కష్టాలను ఓర్చుకొని ఒక్కో మెట్టు ఎక్కుతూ జీవితంలో ముందుకు వెళ్లానని అన్నారు. నేను ఈ గ్రామ బిడ్డనే, గ్రామానికి మంచి జరుగుతుంది అంటే నేనెప్పుడు ముందు ఉంటానని, మీ అందరి బిడ్డగా, మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. గ్రామ ప్రజలకు మంచిని చేకూర్చే ఏ పనికి అయిన నా మద్దతు ఉంటుంది అని, గ్రామ ప్రజల క్షేమమే నా ధ్యేయం అని అన్నారు. నా స్వంత గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని ఇచ్చిన ఆ ముక్కోటి దేవతలందరికీ నా యొక్క పాదాభివందనాలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 02 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు మండలంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి, ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని రావి చెట్టు శ్రీ ఆంజనేయస్వామి పురాతన ఆలయంలో గురువారం జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి,42, వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నమకం చమకం పంచసూత్తాలతో అభిషేకం మంగళహారతి మంత్రపుష్పం ఆశీర్వాదం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు పులిహోర సిరా ప్రసాదాన్ని వితరణ చేశారు, ఈ సందర్భంగా స్వామివారిని సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి , శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డి శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారి పెల్లి రామ్ రెడ్డి నాయకులు బండారి బాల్రెడ్డి నంది కిషన్ గుండాడి వెంకట్రెడ్డి , పారిపెల్లి సంజీవరెడ్డి,నేవూరి శ్రీనివాస్ రెడ్డి పబ్బశేఖరం భూస గంగన్న గుప్త బొమ్మ కంటి రవి గుప్తా, శ్రీనివాస్ గుప్త, బచ్చు శ్రీనివాస్ గుప్తా , మేఘి నరసయ్య తోట బాలయ్య గుప్త నేవూరి రవీందర్ రెడ్డి గన్న బాల్రెడ్డి దొంతి రామచంద్ర రెడ్డి బొమ్మ కంటి రాయేశం గుప్త , కొర్రి రమేష్ భామ్మగారి రాజు , రాము గుప్తా శ్రీ గోదా గోష్టి మహిళా భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు, సద్ది మద్దుల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జయంతి వేడుకలు సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు సిర ప్రసాదము వితరణ చేశారు, శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంతో పాటు శ్రీ మార్కండేయ దేవస్థానంలోని శ్రీ ఆంజనేయస్వామి, ఇందిరమ్మ కాలనీ సమీపంలో ని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మాణిక్య ప్రభు గుడి దగ్గరి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హోలీ పూజారి ఉమాశంకర్ పంతులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి

# మల్లు కుటుంబ వేడుకకు తరలిరండి



**మధిర, ఏప్రిల్ 2( మన వార్త)** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందినిల తనయుడు సూర్య విక్రమ్ ఆదిత్య సాక్షిలా వివాహం మార్చి 5న హైదరాబాద్ శంషాబాద్ జిఎంఆర్ ఏరియాలో అత్యంత వైభవంగా జరిగింది.వివాహం అనంతరం ఈనెల 5న ఖమ్మం వేదికగా గ్రీన్ హిల్స్ (వైయస్ఆర్ కాలనీ రోడ్డు)జరగనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందినిల కుమారుడు సూర్య విక్రమాదిత్య సాక్షిల వివాహ రిసెప్షన్ వేడుకకు మధిర ప్రజలందరూ తరలి రావాలని ఇంటింటి ఆహ్వాన పత్రికలను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రజలకు అందించారు.మల్లు కుటుంబంలో జరిగే వేడుకకు మనందరం ఈ వేడుకకు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదిద్దామని చైర్మన్ సుజాత అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, గుర్రం శ్రీను పసుపులేటి మాధవ్,శంకర్, నందిని, అంజమ్మ,గుర్రం సురేష్, భారతి,జానీ, మిరియాల కిషోర్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## తొండల గోపవరం లో ఘనం గా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**మధిర ఏప్రిల్2( మన వార్త):**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు తొండల గోపవరం గ్రామ పంచాయతీ నందు 99 రోజుల ప్రజా పరిపానలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ కన్నం సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొని గత ప్రభుత్వం చేసిన అప్పులభారం రాష్ట్రం మీద 7 లక్షల కోట్లు ఉన్నప్పటికీ ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క నూతన సంపదను సృష్టించి పాదయాత్ర లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తూ ఉన్నారని ఏదైతే పాదయాత్రలో తమ గోడును వెల్లబోసుకున్న పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన హామీలను అమలుపరచి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద మధ్యతరగతి పార్టీ అని మరోసారి నిరూపించుకునేలా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ మహిళా మణులను సాధికారత వైపు నడిపిస్తున్న భట్టి విక్రమార్కకి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూనే గ్రామ పంచాయితీకి కావలసిన అభివృద్ధి నిధులను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధించి పంచాయతీ సర్పంచ్ కు గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకునేందుకు సహకరిస్తామని తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ కన్నశీ సాహెబ్ మాట్లాడుతూ భట్టి విక్రమార్క సహకారంతో అన్ని సంక్షేమ పథకాలను పంచాయతీ ప్రజలకు చేరవేయడంతో పాటు వారి సహకారంతో పంచాయతీని సమూలంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ నల్లమల బాబురావు సూర్యదేవర వెంకటేశ్వరరావు వార్డు మెంబర్లు బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని ఉప సర్పంచ్ సుంకర రామారావు షేక్ బికార్ సాహెబ్ కాశీబోయిన అరుణ ఐలపోగు కృపావరం వివో అధ్యక్షురాలు ఎల్ ఉష వాసిరెడ్డి విజయ షేక్ ఉద్దండ సాహెబ్ వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ కాశీబోయిన శేషు కుమార్ చేబ్రోలు సాంబయ్య చేబ్రోలు అనిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహిళా సమాఖ్య భవన శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**వెంకటాపూర్ రామప్ప ఏప్రిల్ 2 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ అంచనా విలువ రూవ 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణము పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్‌లో హనుమాన్ జయంతి వేడుకలు...



**–వెంకట రమణ ఆధ్వర్యంలో ఘన పారాయణం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 2 మన వార్త :** హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఆల్వాల్‌లోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వెంకట రమణ ఆధ్వర్యంలో ఘన పారాయణం, వేద స్వస్తి పూజలు నిర్వహించారు.ఉదయం తెల్లవారుజామున నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలన్నీ ప్రధాన అర్చకులు వెంకట రమణ పర్యవేక్షణలో సక్రమంగా నిర్వహించబడ్డాయి. ఆలయం మొత్తం భక్తి పరవశంతో కళకళలాడింది.

## దెందుకూరు గ్రామంలో ప్రగతి ప్రణాళిక విజయవంతం



**మధిర, ఏప్రిల్ 2( మన వార్త )**మధిర మండలం దెందుకూరు గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ గ్రామసభకు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఏఈవో ప్రవళిక పాల్గొన్నారు. ఉప సర్పంచ్ రాయబాల ఝాన్సీ వరలక్ష్మి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాఠశాల ఉపాధ్యాయులు పిహెచ్సి వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు,ఆశకార్యకర్తలు గ్రామ దీపికలు మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, వివిధ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యచరణ (ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక) గురించి గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేశారు. గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు గ్రామ శాఖ అధ్యక్షుడు వూట్ల రాంబాబు,గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయితం ప్రసాదు, రాయల ప్రసాద్, యడ్లపల్లి నాగయ్య అయితం రామయ్య,మాజీ సొసైటీ డైరెక్టర్ నన్నే బోయిన గంగరాజు, భూక్య శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## భార్య కాపురానికి రాలేదని యువకుడి ఆత్మహత్య..



**ఇల్లంతకుంట,ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో భార్య కాపురానికి రాలేదన్న మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన న్యాలం రమేష్ (32) కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర నిరాశకు గురై ఈ దారుణానికి పాల్పడ్డాడు.గత ఐదు నెలల క్రితం రమేష్‌కు తన భార్య లావణ్యతో వివాదాలు చోటుచేసుకున్నాయి.ఈ క్రమంలో ఆరు నెలల గర్భవతిగా ఉన్న లావణ్య పుట్టింటికి వెళ్లగా,అప్పటి నుంచి భార్యాభర్తలు వేరువేరుగా ఉంటున్నారు.భార్య తిరిగి కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురైన రమేష్ బుధవారం రాత్రి తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుడికి రెండేళ్ల కుమార్తె ఉంది.మృతుడి అన్న న్యాలం రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## బహుజన వీరుడు పాపన్న గౌడ్‌కు ఆల్వాల్‌లో ఘన నివాళులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 2 మన వార్త :** తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 116వ వర్ధంతిని ఆల్వాల్ సర్కిల్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జానపద సాహిత్యం ప్రకారం, ఆయన హుస్నాబాద్ ప్రాంతంలో ఏప్రిల్ 2న అమరుడైనట్టు చెబుతారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం వర్ధంతిని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. 2022లో తెలంగాణ ప్రభుత్వం ఈ తేదీని అధికారికంగా ప్రకటించడం విశేషం.ఓల్డ్ ఆల్వాల్ పరిధిలోని ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద ఉన్న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వక్తలు స్పష్టం చేశారు. పాపన్న గౌడ్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఆల్వాల్ ప్రాంతం మొత్తం ఈ కార్యక్రమంతో దేశభక్తి, భక్తి భావాలతో నిండిపోయింది. వర్ధంతి సందర్భంగా ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జహంగీర్ అంతిమ యాత్రలో శవపేటికను మోసిన ప్రభుత్వ విప్...


**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు యండి జహంగీర్ గురువారం రోజు గుండె పోటు తో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ శవపేటిక (జానాజా డోలిని) ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తన బుజ స్కందాలపై మోసి ఘనమైన నివాళులర్పించారు. జహంగీర్ గురించి మాట్లాడుతూ కళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి అలాగే తన వంతుగా ఎండి జాంగిర్ కుటుంబానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జెల శబ్దంలో గళమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహాను భావుడికి నివాళులు తెలిపారు. తన గాత్రంతో ప్రజా సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లు , కళాకారుడిగా మాత్రమే కాదు , సమాజ మార్గదర్శిగా నిలిచిన మహాను భావుడికి ,ఆయన స్వరం ఆగిపోయినా, ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.



## దివ్యాంగులకు 3 చక్రాల స్కూటీలు అందించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ఏప్రిల్ 2 మన వార్త ప్రతినిధి** అంగవైకల్యంతో బాధపడుతున్న ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన దొంగరి మధు కుమారుడు దొంగరి శివమణి మరియు ములుగు పట్టణ కేంద్రానికి చెందిన ఇమ్మడి రవి మంత్రి సీతక్క 3 చక్రాల స్కూటీలు అందించారులి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, మున్సిపాలిటీ కౌనికర్లు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి...

**-పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి....**

**గజ్వేల్ ఏప్రిల్ 02 మన వార్త ప్రతినిధి** విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు ముందుండి పోరాటం చేస్తుండగా, ఇప్పటికే వివిధ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచినట్లు పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం మజీద్ పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గాయత్రీ దేవి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండల శాఖ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఐదు దశాబ్దాల సంఘ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు, ఎన్నో రాయితీలు కల్పించిన ఘనత పిఆర్టియు సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సంఘనీడలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి అండగా ఉంటుండగా, నిబద్ధత, కర్తవ్య నిష్టతతో విశిష్ట సేవలందించిన సంఘం ప్రతి ఉపాధ్యాయుడికి గౌరవం, గుర్తింపు తెచ్చిందని తెలిపారు. కాగా 50 శాతం ఫిట్మెంట్ తో ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కాలపరిమితి ముగిసి 30 నెలలు దాటుతున్న కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. అలాగే ప్రభుత్వం ఉపాధ్యాయుల కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరి చేయాలని, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయలు ఒకే విడతలు చెల్లించాలని కోరారు. అయితే పదవి విరమణ పొందుతున్న గాయత్రీ దేవి విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించగా, సంఘ పటిష్టతకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, మండల సంఘ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయంలో యువత ఆధ్వర్యంలో పూజలు, అన్నదానం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 2 మన వార్త :**మల్కాజ్గిరి యాప్రాల్ డివిజన్ బర్షాపేట్ లోని హనుమాన్ ఆలయంలో యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొని ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మణ్ యాదవ్, ముఖ్యంగా పాల్గొని సేవలందించారు. అలాగే బబులు, నరేందర్, సురేష్, ముఖేష్, పంకజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించడం ద్వారా సేవా భావాన్ని చాటిన యువతను స్థానికులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో మేకపోతుల బండి ప్రదక్షిణ...

**ఇల్లంతకుంట ఏప్రిల్ 02 (మన వార్త ప్రతినిధి);**బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం సందర్భంగా ఇల్లంతకుంట మండలం కేశన్నపల్లె గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పులతో మేకపోతుల బండి ప్రదక్షిణకు గ్రామం నుంచి ఘనంగా బయలుదేరారు. బండి ప్రదక్షిణ జాతర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మేకపోతుల బండి ప్రదక్షిణను చూసేందుకు జాతరకు వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కేశన్నపల్లె స్థానిక సర్పంచ్ పోతరాజు చంటి,ఉప సర్పంచ్ వజ్జపల్లి శ్రీకాంత్,కురుమ సంఘం అధ్యక్షుడు పోతరాజు నాగరాజు,కనకయ్య,కొమురయ్య,రాజు,ఐలయ్య,హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## జంతు శాస్త్ర విభాగంలో సర్టిఫికెట్ కోర్స్

**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 2** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె వి బిక్షమయ్య గారి ఆధ్వర్యంలో, పట్టుపురుగుల పెంపకం పై సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కోర్సు వల్ల నిరుద్యోగ యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకొని ఆదాయ మార్గాలను సమకూర్చుకోవచ్చని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో IQAC కోఆర్డినేటర్ డాక్టర్. ఆంజనేయులు, TAKC కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆది విష్ణు, WEC కోఆర్డినేటర్ వి. వాణి, బి శ్రీనివాస్, సూచరణ్, కృష్ణ ప్రసాద్,మహేష్, మనోహర్, భార్గవి దీపికా,రమ్య రవీందర్, శంకర్ జగన్నాథం తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బెజగామ గ్రామంలో వైభవంగా 'గ్రామ సభ'

**- సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరడమే లక్ష్యం...**

**- బెజగామ గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్...**

**గజ్వేల్ ఏప్రిల్ 02 మన వార్త ప్రతినిధి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామ గ్రామ పంచాయతీ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ఇంకా అందని వారు, కొత్తగా అర్హత కలిగిన వారి నుంచి వినతులు, దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ పరిధిలోని మౌలిక సదుపాయాలు, ఇతర స్థానిక సమస్యలపై ప్రజల నుండి అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. సంక్షేమ పథకాలకు ఉండాల్సిన అర్హతలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అధికారుల ద్వారా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ఫలాలు నేరుగా ప్రజల వద్దకు చేర్చాలనే సంకల్పంతోనే ఈ 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అల్వాల్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 2 మన వార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని విబిఆర్ సమీపంలో మ్యాడం ఫ్యామిలీ ఆధ్వర్యంలో మజ్జిగ (బట్టర్ మిల్క్) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. మ్యాడం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతంలో సేవా స్ఫూర్తి, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఒక మంచి సందేశాన్ని అందించారు.



## కుకునూరుపల్లిలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

**గజ్వేల్ ఏప్రిల్ 02 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేదా అనే అంశంపై సర్పంచ్ అధికారులతో కలిసి చర్చించారు. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు పొందని వారు, కొత్తగా అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, తాగునీరు, ఇతర స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే. ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్నరెడ్డి, ఉమ్మడి కొండపాక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇంద్ల కనకయ్య ముదిరాజ్, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం లావణ్య, లక్ష్మి, కవిత, శ్రీనివాస్, అదిత్య, అఖిల, శ్రీనివాస్, రమేష్, ప్రేమలత, నరేష్, సుజాత, గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి : సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 2 (మన వార్త ప్రతినిధి )**సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలినిరుపేద పోడు సాగుదారులనుఇబ్బందులకు గురిచేయొద్దు పోడు భూముల్లో స్వేచ్ఛగా సాగు చేసుకునే వెసులుబాటు కల్పించండి సర్వే పూర్తయిన భూములకు పట్టాల జారీ చేయాలిఅధికారులు స్పందించకుంటే పోడు రైతులకు అండగా పోరాడతాంసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కెసాబీర్పాషాలక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా అటవీ శాఖా అధికారి కార్యాలయంలో జిల్లా అధికారి (ఐఖీూ)కు వినతి పత్రం అందించి పోడు సాగుదారుల సమస్యలను అధికారికి వివరించిన జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే...

**నిజాంపేట ఏప్రిల్ 2( మన వార్త ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని, పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో గురువారం మండలానికి సంబంధించి 23 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గాయత్రి మాత ఆలయ 34వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ చైర్మన్ చంద్రపాల్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ను శాలువాతో సన్మానించారు. మండల ప్రజలపై గాయత్రి మాత అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, నాయకులు దేమే యాదగిరి, లింగస్వామి, వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగులో తొలి ఏఐ సినిమా 'అంబాస్ రివెంజ్'..




**హైదరాబాద్,** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ, పూర్తిస్థాయి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో రూపొందుతున్న తొలి తెలుగు ఫీచర్ ఫిల్మ్‌గా 'అంబాస్ రివెంజ్' సిద్ధమవుతోంది. మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర 'అంబ' కథను ఆధునిక టెక్నాలజీతో మేళవిస్తూ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ లలితకళా చిత్రాలు మరియు నక్క తోక ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాతగా శ్రీకాంత్ రెడ్డి కుందూరు వ్యవహరిస్తుండగా, సహ నిర్మాతగా రాణి మాడిసన్ ఉన్నారు. ఈ చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్‌గా జయవర్ధన్ మాడి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, తెలుగు సినీ పరిశ్రమలో ఎప్పుడూ లేని విధంగా ఒక కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యాధునిక ఏఐ టూల్స్‌ను ఈ ప్రాజెక్ట్ కోసం వినియోగిస్తున్నామని, విజువల్స్ రూపకల్పన, పాత్రల డిజైన్, కథన నిర్మాణంలో కొత్త శైలిని ప్రేక్షకులకు అందించబోతున్నామని చెప్పారు. కేవలం సాంకేతిక ప్రదర్శన కాకుండా, కథానికకు కొత్త అనుభూతి ఇవ్వడం ఈ చిత్ర లక్ష్యమని వెల్లడించారు. ఈ వినూత్న చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో పూర్తిస్థాయి ఏఐ ఆధారిత సినిమా రూపుదిద్దుకోవడం ఒక కీలక పరిణామంగా సినీ వర్గాలు భావిస్తున్నాయి. పౌరాణిక గాథను ఆధునిక సాంకేతికతతో మేళవిస్తూ రూపొందుతున్న ఈ చిత్రం, భవిష్యత్తులో సినిమా నిర్మాణ విధానాన్ని మార్చే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# రామాయణ' నుంచి రాముడి గ్లింప్స్ విడుదల..




**హైదరాబాద్,** బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి కీలక అప్డేట్ వెలువడింది. నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రంలో రాముడిగా నటిస్తున్న రణబీర్ కపూర్కు సంబంధించిన గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నమిత్ మల్హోత్రా నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి. గ్లింప్స్‌లో రణబీర్ కపూర్ రాముడిగా ఎంతో గంభీరంగా, శాంత స్వభావంతో కనిపిస్తున్నారు. సంప్రదాయ వేషధారణలో ఆయన లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఆయన ముఖంలో కనిపించిన ప్రశాంతత, ధైర్యం, దైవత్వం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఈ చిత్రంలో సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. విజువల్స్, గ్రాఫిక్స్, నిర్మాణ విలువలు అంతర్జాతీయ స్థాయిలో ఉండనున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగాన్ని 2026 దీపావళి సందర్భంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళికలు రచిస్తోంది. భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని ప్రపంచ స్థాయిలో కొత్తగా పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి సుమారు రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. తాజా గ్లింప్స్ విడుదలతో 'రామాయణం'పై ఆసక్తి మరింత పెరిగింది. రాబోయే రోజుల్లో టీజర్, ట్రైలర్ విడుదలలతో సినిమా పై మరింత హైప్ పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# పట్టికలో ఢిల్లీ దూకుడు...



**లక్నో,** ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. లక్నో సూపర్ జెయింట్స్పై ఘన విజయం సాధించి మూడో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో ఢిల్లీ నెట్ రన్‌రేట్ +1.397కి పెరిగి, ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ జట్లను వెనక్కి నెట్టింది. ఈ రెండు జట్లు వరుసగా నాలుగో, ఐదో స్థానాలకు పడిపోయాయి. అన్ని జట్లు ఒక్కో మ్యాచ్ మాత్రమే ఆడినా, నెట్ రన్‌రేట్ ఆధారంగా స్థానాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ +4.171 రన్‌రేట్‌తో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు +2.907తో రెండో స్థానంలో కొనసాగుతోంది. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో తొలుత ఢిల్లీ బౌలర్లు ప్రత్యర్థిని 141 పరుగులకే పరిమితం చేశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఒక దశలో 26 పరుగులకే 4 వికెట్లు కోల్పోయినా, సమీర్ రిజ్వీ అద్భుతంగా రాణించి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కేవలం 47 బంతుల్లో 70 పరుగులు చేసి అజేయంగా నిలిచి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఈ విజయంతో ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో టాప్-3లోకి చేరి గట్టి సంకేతాలు ఇచ్చింది. రాబోయే మ్యాచుల్లో ఇదే జోరు కొనసాగిస్తే టాప్-2లోకి కూడా చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు లక్నో జట్టు మాత్రం ఇంకా పాయింట్ల ఖాతా తెరవకపోవడంతో ఒత్తిడిలో పడింది.

# ఐపీఎల్‌లో రాజస్థాన్ టాప్...



**ముంబై,** ఐపీఎల్ 2026 సీజన్ ఆసక్తికరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రతి జట్టు ఒక్కో మ్యాచ్ ఆడగా, పాయింట్ల పట్టికలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. గెలిచిన జట్లన్నీ రెండు పాయింట్లు సాధించినప్పటికీ, నెట్ రన్‌రేట్ ఆధారంగా స్థానాలు నిర్ణయించబడ్డాయి. చెన్నైపై భారీ విజయం సాధించిన రాజస్థాన్ రాయల్స్ జట్టు +4.171 నెట్ రన్‌రేట్‌తో అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (+2.907), మూడో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ (+1.397) ఉన్నాయి. నాలుగో స్థానంలో ముంబై ఇండియన్స్ (+0.687), ఐదో స్థానంలో పంజాబ్ కింగ్స్ (+0.509) కొనసాగుతున్నాయి. ఇక ఓటమితో ప్రారంభించిన గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ఆరు నుంచి తొమ్మిదో స్థానాల్లో ఉన్నాయి. అయితే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చెత్త నెట్ రన్‌రేట్‌తో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. ఈ సీజన్ ప్రారంభంలోనే బలహీన ప్రదర్శన కనబరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇంకా ప్రతి జట్టు మరో 13 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండటంతో పాయింట్ల పట్టికలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. లీగ్ దశ ముగిసే సరికి అగ్ర స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్ మ్యాచ్‌లకు అర్హత సాధించనున్నాయి. ప్రస్తుతం మాత్రం రాజస్థాన్ జట్టు అద్భుత ఫామ్‌తో టాప్‌లో కొనసాగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com